RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 53 పేజీలు: 08 శుక్రవారం 08 ఆగస్ట్ 2025



# మా పోరాటాన్ని పూర్తి చేశాం..

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలన్నది మా కమిట్మెంట్ అని.. దానికి మా ఆఖరి పోరాటాన్ని నిన్నటితో పూర్తి చేశామని అన్నారు.కులగణన, రిజర్వేషన్ల సాధనలో మా చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. బిసిలపై ప్రేమ ఉంటే.. కేంద్రం వెంటనే బిల్లును ఆమోదించాలన్నారు. జంతర్ మంతర్ వేదికగా మా వాయిస్ ను బలంగా వినిపించామని, బిల్లుపై ఇక బిజెపి పార్టే నిర్ణయం తీసుకోవాలన్నారు.మా కమిట్మెంట్ కు విపక్షాల సర్టిఫికెట్ అవసరం లేదని.. అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం బిఆర్ఎస్ నైజమని విమర్శించారు. ఒకవేళ బిసి బిల్లును కేంద్రం ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచిస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

# 50 ఏళ్లకే పెన్షన్లు..

ప్రజా గొంతుక డెస్క్ నేతన్నలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కూటమి ప్రభుత్వం వచ్చాక చేనేత కార్మికులకు అండగా ఉంటామని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేస్తూ మరో సంచలమైన ప్రకటన చేశారు. చేనేత కార్మికులకు 50 ఏళ్ళ వయసు నుంచే ప్రభుత్వం పెన్షన్ ఇవ్వనుందని సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు.



# ప్రధాని మోదీ "పరీక్ష పే చర్చ" కు గిన్నిస్ రికార్డు..



ప్రజా గొంతుక డెస్క్ 2025లో జరిగిన ఈ ఎడిషన్‌కు "ఒక నెలలో సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక మంది నమోదు చేసుకున్నారు. దీంతో ఇది కేవలం ఒకే నెలలో 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లతో పౌర నిశ్చితార్థ వేదికపై అత్యధిక రిజిస్ట్రేషన్‌లతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ప్రవేశించింది.ఈ మేరకు గత ఆగస్ట్ 4వ తేదీని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు అశ్విని వైష్ణవ్, జితిన్ ప్రసాద గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్‌ను అందజేశారు.



# ఏసీబీ చరిత్రలోనే అవినీతి రికార్డు

ప్రజా గొంతుక డెస్క్

- ఆఫీసులోనే 25 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన గిరిజన శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్
- ఇంత భారీ సొమ్ముతో దొరకడం తొలిసారి బిల్లుల మంజూరుకు ఏకంగా 5 కోట్ల డిమాండ్..
- ఇవ్వనందుకు కాంట్రాక్టరుకు 35 కోట్లు పెండింగ్
- గతంలోనూ రెండుసార్లు చిక్కిన వైనం
- రిటైర్మెంట్‌కు 3 వారాల ముందు మళ్లీ జైలుకు




# ప్రజలను తప్పుదోవ పట్టించకండి

ప్రజా గొంతుక డెస్క్ నకిలీ ఓట్ల విషయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న వాఖ్యలు పూర్తిగా అబద్ధమని పేర్కొన్న ఈసీ ఆయనను ప్రమాణం చేయాలని కోరింది. 'ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాకు సంబంధించి రాహుల్‌కు ఏమైనా సందేహాలు ఉంటే ఆయన నిబంధన 20(3)(బి) ప్రకారం రాహుల్ తన ఆరోపణలకు ఆధారాలు చూపించాలి. అంతేకాదు సతకం చేసిన పేపర్లను ఈసీకి సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆయనకు తన మాటలపై విశ్వాసం లేకుంటే.. అనవసరమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి. లేనిపోని ఆరోపణలు చేస్తూ జనాలను తప్పుదోవ పట్టించడం సరికాదు' అని ఎక్స్ వేదికగా రాహుల్‌కు తెలియజేసింది ఈసీ




# అందరి లెక్కలు సరి చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో రెండేండ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం..అందరి లెక్కలు సరి చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కలెక్టర్లు, పోలీసు అధికారులకు ఒక్కటే చెబుతున్నా. పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. ఖైరతాబాద్‌లో మొన్న రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ కలిసి చిలుక పలుకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్లు మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ఎక్కువ సమయం లేదు. మరో రెండున్నరేండ్లలో మళ్లీ మేమే వస్తాం. ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నారో.. రేవంత్ రెడ్డి కంటే ఎక్స్‌ట్రాలు చేసే వారందరి పేర్లు బరాబర్ రాసి పెట్టుకుంటాం. ప్రతి ఒక్కరి మాటలు యాది పెట్టుకుంటాం. అన్ని లెక్కలు సెటిల్ చేసే బాధ్యత నాది అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 07 ఆగస్ట్ 2025



# పేదలకు వరం లాంటిది సీఎం సహాయనిది.......

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :07వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 47 మంది (సి యం ఆర్ ఎఫ్) చెక్కులు అందజేత.దాదాపు 47 మందికి %=ం%.21,4,000 విలువ గల చెక్కులు అందజేత.ముఖ్యమంత్రి సహాయనిధీ (సి యం ఆర్ ఎఫ్) పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం హర్షదాయకంఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

# పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న

## బి ఆర్ ఎస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు..... షేక్ వహాబ్




(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:07నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హజారిగూడెం గ్రామ వాస్తవ్యులు బి ఆర్ ఎస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు షేక్ వహాబ్ పుట్టిన రోజు వేడుకలు06.08.2025న హాలియా లో ఘనంగా కేక్ కట్ చేసి జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# సఫాయికి సలాం కార్యక్రమం.

## కృషి విజ్ఞాన గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 07: మెదక్ జిల్లా. శివంపేట మండల మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంగా సఫాయికి సలాం కార్యక్రమం మండల కేంద్రమైన శివంపేటలో గల రైతు వేదికలో శు క్రవారం మధ్యాహ్నం 1 గంటకు కలదు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలంలో గల 110 మంది సపాయి కార్మికులకు సన్మాన కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్పర్సన్ కోదండ రెడ్డి , మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య , నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి , మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు, శివంపేట మండల ఎమ్మార్వో , ఎంపీడీఓ హాజరుకానున్నారు.కావున శివంపేట మండల ప్రముఖులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.

# రాఖీ పండుగ విశిష్టత..



రాఖీ పండుగ,లేదా రక్షాబంధన్, సోదరుడు మరియు సోదరి మధ్య ఉన్న అనుబంధాన్ని జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ.ఈ పండుగ శ్రావణమాసంలో పౌర్ణమి రోజున వస్తుంది.రాఖీ పండుగ రోజున,సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి,అతని మంచి ఆరోగ్యాన్ని మరియు శ్రేయస్సును కోరుకుంటుంది.ప్రతిగా,సోదరుడు తన సోదరిని అన్ని కష్టాల నుండి రక్షిస్తానని వాగ్దానం చేస్తాడు. అనుబంధానికి ప్రతీక:రాఖీ పండుగ సోదరి,సోదరుల మధ్య ఉన్న ప్రేమ,ఆప్యాయత మరియు రక్షణ యొక్క బంధాన్ని బలోపేతం చేస్తుంది. రక్షణ కంకణం రాఖీ:రాఖీ అనేది సోదరుడి చేతికి కట్టే ఒక రక్షా కంకణం,ఇది సోదరి తన సోదరుడిని అన్ని హానిల నుండి రక్షించాలని కోరుకుంటుంది. రియు ఆమెకు అండగా ఉండటానికి ఒక బాధ్యతను కూడా సూచిస్తుంది. రాఖీ వలన సమాజంలో ఐక్యత:ఈ పండుగ సమాజంలో సోదరభావం మరియు ఐక్యతను ప్రోత్సహిస్తుంది,ప్రజలందరూ ఒకరినొకరు గౌరవించుకోవడానికి మరియు ప్రేమించుకోవడానికి ప్రేరేపిస్తుంది. రాఖీ పండుగ కుటుంబ బంధాలను బలోపేతం చేస్తుంది:రాఖీ పండుగ కుటుంబ సభ్యుల మధ్య బంధాలను బలోపేతం చేస్తుంది మరియు వారి మధ్య ప్రేమ,ఆప్యాయతలను పెంచుతుంది. రాఖీ పండుగ యొక్క మూలాలు:రాఖీ పండుగ యొక్క మూలాలు పురాతన ఇతిహాసాలలో ఉన్నాయి.ఒక ప్రసిద్ధ కథనం ప్రకారం,ద్రౌపది శ్రీ కృష్ణుడి చేతికి గాయం అయినప్పుడు,తన చీర కొంగును చించి కట్టడం ద్వారా రక్షించింది.దీనికి గుర్తుగా,రాఖీ పండుగను జరుపుకుంటారని చెబుతారు.

ప్రచురణ : ఘంటసాల పెంటయ్య తెలుగు పండితులు,ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి.

# చెట్టును ఢీ కొట్టిన కారు ఇద్దరు మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 07: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చాకరిమెట్ల దేవాలయ సమీపంలో వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఉప్పల ఆంజనేయులు, శివంపేట మండల కేంద్రానికి చెందిన కొడకాంచి బాలమణి ఇద్దరు సంఘటన స్థలంలోనే అక్కడికక్కడ మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పొడిశెట్టి ప్రేమ్ కుమార్ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వారి అమ్మ గారు పొడిశెట్టి సుగుణ గారు నిన్న అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న, ధర్మసాగర్ మండల ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీవో అఫ్జల్, సూపర్డెంట్ రామ్మోహన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మరియు సిబ్బంది విచ్చేసి సుగుణమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.....



# జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:07 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ చేనేత దినోత్సవం పురస్కరించుకొని చేనేత సంఘం అధ్యక్షులు గుంటి సత్యనారాయణ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేశారు మానవాళికి ప్రపంచానికి బట్టను తయారుచేసి అందించిన చేనేత కార్మికులు అగ్గిపెట్టెలో చీర తయారు చేసిన చేనేత కార్మికులు ఎంతోమంది కళాకారులు చేనేత కళాకారులు వారందరినీ ప్రభుత్వంగుర్తు చేసుకున్నారు ప్రభుత్వం కూడా చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో,చేనేత సంఘం ఉపాధ్యక్షులు ఏలే రాములు ప్రధాన కార్యదర్శి విప్ప వీరయ్య, కోశాధికారి రాపోలు కృష్ణమూర్తి, మరియు, చేనేత సంఘం డైరెక్టర్ పెండెం స్వరాజ్యం,చేనేత సంఘం డైరెక్టర్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

# వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా... పాత్లావత్ చందు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఏనుగు చెరువు తండా లో... పెద్దల సమక్షంలో.. గణేష్ నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా పాత్లావత్ చందు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... ఉప అధ్యక్షులుగా కేతావత్. సందీప్, లను ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కరోబార్ విస్లావత్ సురేష్ నాయక్, పాత్లావత్ రాజు నాయక్, పాత్లావత్ రఘు నాయక్, మాజీ వార్డు మెంబర్ కేతావత్ తౌర్య నాయక్, మాజీ వార్డ్ మెంబర్ పాత్లావత్ బాలు నాయక్, వీస్లావత్ కృష్ణ నాయక్, విస్లావత్ నరేష్ నాయక్, విస్లావత్ శ్రీకాంత్ నాయక్, పాత్లావత్ రవి నాయక్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పవర్ 99 తో అధిక దిగుబడులు సాధించవచ్చు. ఎం కృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు పత్తి చేనుకు పవర్ 99 మందు వాడడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని ఒన్స్అగ్రి లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ అధికారి ఎం. కృష్ణ అన్నారు గురువారం మండలం లోని నడికుడా గ్రామానికి చెందిన బాలాగోని శ్రీనయ్య రైతు పత్తి పంటను పరిశీలన చేశారు పవర్ 99వాడడం వల్ల పత్తి చేను మంచి గ్రోత్ వచ్చి పంగలు ఎపుగా పెరిగింది అన్నారు ఈ కార్యక్రమం లో శ్రీ వీర బ్రమేంద్ర స్వామి ఎరువుల డీలర్ మహేష్, రైతులు పాల్గొన్నారు



# జర్నలిస్ట్ వీరాభిమాని జన్మదిన వేడుకలు

ఏనుగు చెరువు తండా.. భాస్కర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్, శ్రీకాంత్ అన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన అభిమానులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండా కి చెందిన భాస్కర్ నాయక్ జన్మదిన సందర్భంగా.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ అభిమాని అయినటువంటి భాస్కర్ నాయక్ నా యొక్క పుట్టినరోజు వేడుకలకు రావాలని కోరడంతో.. అక్కడికి వెళ్లిన జర్నలిస్టుకి ముందుగా శ్రీకాంత్ అన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ... అనంతరం అభిమానికి శాలువాతో సన్మానం చేసిన అనంతరం కేక్ కటింగ్ చేయించి ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని ఎల్లవేళలా ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఉండాలని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కోట మైసమ్మ అమ్మవారి తల్లి ఆశీర్వాదం ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... అనిల్, వినోద్, విజయ్, నయీమ్ ఖాన్, రాకేష్, కొత్య, మహబూబ్ ఖాన్, రాజు, ప్రవీణ్, వసంత్, శివ, విజయ్, యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల గురువారం 11 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా హాజీపూర్ మండల్ పడ్తన పెల్లి గ్రామానికి చెందిన చిందం లింగయ్య , అంకం లచ్చయ్య చేనేత కార్మికులకు పూల బోకేలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానము చేసినారు. అనంతరం పలువురు సంఘం నాయకులు మాట్లాడుతు చేనేత అంటేనే చైతన్యం అని అలాంటి చేనేత కార్మికులను ప్రభుత్వాలు ఓట్ల కోసం వాడుకుంటున్నాయి తప్ప వారి సంక్షేమం కోసం ఆలోచించిన దాఖలాలు లేవు అని, చేనేత అంటే వృత్తి కాదు అది మన అస్తిత్వం అని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల బడ్జెట్ ను విడుదల చేయాలని , చేనేత పై జీఎస్టీ రద్దు చేయాలని , జాతీయ చేనేత బోర్డు ను పునరుద్ధరించలని ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు .అదే విధంగా పద్మశాలీయులు చేనేత కార్మికులు , రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలి అని మేమెంతో మకాంత వాట కొరకు రాజ్యాధికారంలో వాటకొరకు తెలంగాణ జాతిపిత చేనేత సహకారోద్యమ పితమహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పోరాడాలని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో మన పద్మశాలీయుల సత్తా చాటాలని అన్నారు .పోగును వస్త్రంగా మలిచి మనిషి మనాన్ని కాపాడేది చేనేత వృత్తి అని , చేనేత వస్త్రాలనే ధరిద్దాం నేత అన్నలకు అండగా ఉందాం అని చేనేత కార్మికులకు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు , జిల్లా బీసీ జేఏసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య, పడ్తన పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంకం కృష్ణమూర్తి , పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అడిచర్ల సాగర్ (టీచర్) , శ్రీమతి కె మమత రాణి (లెక్చరర్) , సంఘం నాయకులు చెరుకు నారాయణ, చెట్టు పెల్లి లక్ష్మిరాజం , దాసరి మల్లయ్య , చిందం రాజలింగు , తిరుపతి , లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల పెన్షన్లు రద్దు చేశారు..



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు07//కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల పెన్షన్లు రద్దు చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల పెన్షన్లు రద్దు చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.మీ ప్రభుత్వం వచ్చి 20నెలలు గడిచినా ఏమి సాధించారని ప్రశ్నించారు.తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ మొదలు పెట్టలేదన్నారు.4000 రూపాయల పెన్షన్ ఇస్తామనిహామి ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కు గురు దక్షిణ కింద గోదావరి జలాల ను బన క చర్లకు తరలిస్తున్నారన్నారని ఆరోపించారు.కన్నె పల్లి పంపులను ఇప్పుడు ఆన్ చేస్తే రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్ట్ లన్నింటిలో నిరుచేరుతాయన్నారు.గోదావరి జలాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు.మధ్యాహ్నం భోజనం పథకం బోజన బిల్లులు ధర్నా చేస్తే వారి పై కేసులు పెడుతున్నారని ప్రభుత్వం పై మండి పడ్డారు.గత 21నెలల కాలంలో కోడి గుడ్డకు కూడా టెండర్లు పిలిచి ఇప్పటికీ గుత్తా దార్లను కూడా ఎంపిక చేయడం లేదన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మూటలు మోయడానికి ఢిల్లీ కి వెళుతున్నాడు తప్పా రాష్ట్ర పరిపాలన మీద దృష్టి పెట్టడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ...!



ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మ్యాకల కాంతారావు,గాజంగి అశోక్,బొమ్మ కంటి గోపాల్, సభ్యులు మచ్చ నారాయణ,మామిడాల లక్ష్మీనారాయణ,వాసం స్వామి,దాసరి గంగాధర్,దిలీప్,లక్ష్మీనారాయణ,ప్రభాకర్,గంగన్న,మధు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పలు రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని రైల్వే జీఎంను కలిసిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మంచిర్యాల రైల్వే స్టేషన్ లో పలు రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలనిమంచిర్యాలలో నాగపూర్- సికింద్రాబాద్ వందే భారత్ రైలు నిలుపుదల చేయాలని, తిరుపతి వెళ్లి భక్తుల సౌకర్యార్థం నూతన రైలు మంజూరు చేయాలని, చెన్నయ్ సెంట్రల్- జోధ్ పూర్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని హమాలివాడ మూతపడ్డ రైల్వే గేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సికింద్రాబాద్ రైల్ నిలయం లో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కి ఎమ్మెల్సీ అంజి రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ వినతి పత్రం అందించినారు



## ఎర్ర పరశురాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన పాల్వాయి స్రవంతి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి చౌటుప్పల్ మండలం పీపల్ పహడ్ గ్రామానికి చెందిన ఎర్ర పరశురాములు పార్దివ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహయంగా అర్థిక సహయం అందజేసి ఆ కుటుంబానికి అన్ని వేళాల అందుబాటులో ఉంటానాని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండ యాదగిరి,ఎర్ర అంజయ్య,దోసపాటి అశోక్ ఎర్ర బాలయ్య, ఎర్ర పెంటయ్య, సిలివేరు నరేష్,యర్ర మహేష్,ఎర్ర యాదగిరి,ఎర్ర గౌతం.తదితరులు నివాళులు అర్పించినారు.

## గొర్రెలకు మేకలకు నీలి నాలుక వ్యాధి( బ్లూ టంగ్) నివారణ టీకాల కార్యక్రమం..



ప్రజా గొంతుక ప్రతినిధి/ఆగస్టు 7(మల్దకల్) మల్దకల్ మండలం లోని అమరవాయి గ్రామంలో ఉచిత నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. జిల్లా పశు వైద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణ నష్టం నుంచి కాపాడుకోవచ్చని అన్నారు.ఈ వ్యాధి సోకిన జీవాలకు 104 నుంచి 107 ఎఫ్ డిగ్రీల వరకు జ్వరం ఉంటుంది. వ్యాధి సోకిన గొర్రెల పెదవులు, చిగుళ్ళు వాచి పెదవుల లోపలి భాగం ఎర్రబడి చిన్న చిన్న గుల్లలు ఏర్పడతాయి.వ్యాధి చివరి దశలో నాలుక నీలిరంగులో మారుతుంది. వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున యాజమాన్యం ముందస్తు చర్యల్లో భాగంగా గొర్రెలకు మరియు మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1200 గొర్రెలు మరియు 50 మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వాయి పశువైద్యాధికారి డాక్టర్ ఉష , జూనియర్ అసిస్టెంట్ భీమయ్య,పశు వైద్య సిబ్బంది పశుఘన సహాయకులు ( లైవ్ స్టాక్ అసిస్టెంట్ ) గోవర్ధన్, సిబ్బంది మధు, గోపాల్ మిత్ర ఆంజనేయుల పాల్గొనటం జరిగింది.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ చిన్న కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి గురువారం రోజు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ క్లాత్ మరియు రెడీమేడ్ అసోసియేషన్ వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అలాగే చేనేత కళాకారులకు జోహార్లు తెలియజేయడము జరిగినది అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ చేనేత వస్త్రం ధరించండి చేత కళాకారులను ప్రోత్సహించండి జై చేనేత జై జై చేనేత అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్ గారు కోశాధికారి మసరం యాదగిరి గారు రీసెంట్ చంద్రారెడ్డి స్వామి తడక నరసింహ జిల్లా బిక్షం కర్ణాటక పిల్లలమర్రి అశోక్ గోశిక కరుణాకరు విడం కైలాసం ఉన్న రామకృష్ణ బాష్పాల జగదీష్ గంజి రవి, గోశిక రవి లోక విష్ణు రావుల ముత్యాలు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అంజన సాయి మెడోస్ 9,వ వార్డు కృష్ణవేణి స్కూల్ పరిసర ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు ఆదేశానుసారంమున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి విచ్చేసి మొక్కలు నాటడం జరిగినది.చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 20,వార్డులలో వార్డుకు కేటాయించిన 300 మొక్కల టార్గెట్ ను వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు,పారిశుద్ధ్య సిబ్బంది, మున్సిపల్ స్టాఫ్ అందరూ కలిసి వారికి కేటాయించిన వార్డులలో మొక్కలు నాటడం జరిగినది.గోల్డెన్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేసినటువంటి బయో మైనింగ్ ప్లాంట్ నీ ఓపెనింగ్ చేశారు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్ రాం రెడ్డి మేనేజర్ అంజయ్య,ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి డంపింగ్ యార్డ్ ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య,ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి, మాస్ ప్లాంటేషన్ సూపర్వైజింగ్ ఆఫీసర్లు రఘుపతి , లింగయ్య ,ఎస్ ఐ హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ మహేష్, ఈఈ న్యాయమైన రేణుకుమార్,కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ గుత్తా గోపాల్ రెడ్డి, కృష్ణవేణి స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం, కాలనీ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, ఆర్ పి లు , పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## లావుడ్యా స్వామి ని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 07 ఆగస్టు 2025. కాంగ్రెస్ కార్యకర్త లావుడ్యా స్వామిని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో కాంగ్రెస్ యువ కార్యకర్త స్వామి తల్లి లావుడ్యా బుజ్జి ఆకస్మికంగా మరణించగా , ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ అధ్యక్షుడు బోనగిరి సారయ్య, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న, బోనగిరి స్వామి, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బాధవత్ చందర్ ,యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భూక్య అరవింద్, సీనియర్ నాయకులు బాధవత్ వీరు ,బాధవత్ పెద్ద వీరు, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య , మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్, పెద్దమ్మల రాజేందర్, తేజవత్ భద్రు, ఇస్లావత్ వీరు, బాధవత్ బాలు నాయక్, ఇస్లావత్ భద్రు ,బాధవత్ కిశోర్, ఇస్లావత్ రాంచందర్, తేజవత్ శివ ,బీమా మల్లు ,బాలు షేక్ కయాజ్ ,కరెడ్ల శివ, బాధవత్ సురేష్, ఒంటరి రాజు, వెంకటేష్, ప్రసాద్, ఒంటరి అశోక్, బాధవత్ రవి, ఇస్లావత్ అనిల్, రాజు, తేజవత్ శ్రీకాంత్ ,పడిదం రాకేష్, గోనియా, లచ్చి రాం, బోనగిరి రాజు, పెండ్యాల నగేష్ , మహిళలు మంజుల, సునీత, భద్రమ్మ ,సరిత, అరుణ ,బద్రి ,కమల, మమత ,విమల, రజిత ,లచ్చమ్మ ,సుక్కి తదితరులు పాల్గొన్నారు..

## యువజన కాంగ్రెస్ నాయకునికి మార్కెట్ చైర్మన్ పరామర్శ...



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 07 ఆగస్టు 2025.యువజన కాంగ్రెస్ నాయకుడు పుటికల అఖిల్ ని , నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పరామర్శించారు.చెన్నారావుపేట మండలం ఉమ్మడి ఎల్లాయగూడెం మాధవనగర్ లో, అనారోగ్యంతో మరణించిన పుటికల నర్సయ్య పార్థీవ దేహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పూలమాల వేసి, నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ,మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, ఈ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల కనకమల్లు ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ , మాజీ ఎంపీటీసీ వెంకన్న, కుండే కుమారస్వామి, బాషబోయిన రమేష్, బాషబోయిన భిక్షపతి, పానుగంటి ప్రభాకర్, గంధం బుచ్చి రాములు ,పోతరాజు నర్సయ్య ,మగ్గిడి సాంబయ్య మంచాల సారయ్య, దాసరి సాంబయ్య ,రూపిక సుమన్ ,కాలేపాక ఎల్లస్వామి ,మంచాల శ్రీను, బేతం రాజు, గటిగొప్పుల సాంబయ్య , గాదె అశోక్ , జల్లే బాలక్రిష్ణ, సాంబరాజు, సాయికుమార్, దిలీప్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస వచ్చిన నేతలకు కుర్చీల కొట్లాట

### తప్ప మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై ధ్యాస లేదు- శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం



నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని మండల బిజెపి కార్యాలయంలో నిర్వహించినటువంటి పత్రికా విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అదనంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ లాడ్స్ ద్వారా మహేశ్వరం, కందుకూరు మండలాలకి 1కోటి 25 లక్షల నిధులను కేటాయించారని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీలు కూడా అభివృద్ధిపై ధ్యాస పెట్టాలని, అలాగే అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై స్పందించాలని...అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు పంతు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రావణ్ కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు రఘుపతి గౌడ్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, పరమేష్, జంగయ్య, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, చింటూ, బూత్ అధ్యక్షులు సత్యం, శివ, రాఘవేందర్, రాజు నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 08 ఆగస్ట్ 2025




## కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 07 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ కై ఢిల్లీ గడ్డపై తెలంగాణ కాంగ్రెస్ సైన్యం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఆవుల యాదయ్య మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెల్లి అట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా ఢిల్లీ నుండి హైదరాబాదుకు తిరిగి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, ఐలమ్మ, దయాకర్, నరసింహ నాయక్, రాజు, సుధాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ ఏసిపి కి రాఖీ కట్టిన ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్స్



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ కి సీఐ మన్మథ కుమార్ కి రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమ్మాయిలకు ఎప్పుడు రక్షణ కల్పించాలని చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి విద్యను కొనసాగించే విద్యార్థుల పైన దాడులను అరికట్టాలని వారు అన్నారు, అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి షీ టీం అనేది షూటింగ్ గా మారింది తప్ప అమ్మాయిలపై జరుగుతున్న దాని అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది అత్యాచారాలు లేని సమాజం కోసం షీ టీం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు డోనూరు శ్రావణ్ నాయకులు శ్రీవల్లి ,అఖిల , అక్షయ,శ్రావ్య,ప్రవీణ్ ,ఆకాష్ ,నరేందర్, చందు ,ప్రసాద్, వంశీ ,తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు.




ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన లివరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, శీలం సత్యనారాయణ,కొంపెల్లి రాజు పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారు, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ కుంభం కోమల్ రెడ్డి, , బానోత్ రమేష్,కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

## గర్గుల్ ఆరోగ్య ఆయుష్మాన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ గురువారం కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు..రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు...ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు.. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలి. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ 7 ఆగస్టు 2025. కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజా నగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బేస్ట్ మెట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా?ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరం అందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చి నాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక, మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి లను ఆదేశించారు. మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



## షైన్ హై స్కూల్ లో ఘనంగా రాఖిపూర్ణిమ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో రాఖిపూర్ణిమ వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులుఅందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.బాలికలు అందరు బాలురకు రాఖీలను కట్టారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ ప్రభోదమే రాఖి అని, శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకోవడం సంప్రదాయం అన్నారు. అన్నా చెల్లెళ్ళుఅక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సోదరుల చేతికి రాఖి కట్టి, వారు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని సోదరి ఆశిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మియా ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కలశ స్థాపనతో సంతోషిమాత జన్మదిన వేడుకలు ప్రారంభం



సూర్యపేట ఆగస్టు 07 ( ప్రజా గొంతుక )సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో త్రయాహ్నికంగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజా మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, మండపరాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. ప్రత్యేకంగా జన్మదిన వేడుకల సందర్భంగా రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, అశోక లక్ష్మి, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో వన మహోత్సవం

వలిగొండ ఆగస్టు 7 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశాల మేరకు వలిగొండ మండల కేంద్రంలో వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యం కావాలని ఈ సందర్భంగా ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్.తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజా గొంతుక//హత్నూర 07//

హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ కోర్సులో 18 ఖాళీలు ఉండగా ఒకేషనల్ సీజిఏ,34 ఈసీటీ37. సీఎస్16 కోర్సులలో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ ను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కళాశాలలో విద్యార్థులు ఒరిజినల్ కాస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్లతో సహా హాజరుకావాలని సూచించారు. అ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓసి, అన్ని తరగతుల వారు అప్లై చేసుకోవచ్చు. స్పాట్ అడ్మిషన్స్ కళాశాలలోనే ఉంటుందని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు 9849268240.8106016168 కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సేవా రత్న నేషనల్ అవార్డులకి ఎంపికైన అమీర్అలి ఫౌండేషన్ సభ్యులు




నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:07 మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వివిధ రంగాలలో సేవా చేసే వారిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ఇచ్చే పురస్కారంకి అమీర్అలి ఫౌండేషన్ సభ్యులు హాలియా షేక్. జానిపాషా కి డా.ఎ.పి.జే. అబ్దుల్ కలాం సేవా రత్న నేషనల్ అవార్డు 2025 మరియు అనుముల గ్రామానికి చెందిన పి.ఏడుకొండలు భారత్ సేవరత్న నేషనల్ అవార్డు 2025 కి ఎంపిక చేసినందుకు మనం ఫౌండేషన్ చైర్మన్ డా.చక్రవర్తి కి ధన్యవాదాలు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ సేవా కార్యక్రమాలను గమనించి మా గురించి మనం ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకెళ్ళిన కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.శివలీల కి ప్రత్యేక కృతజ్ఞతలు శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అంటూ మన చేతనైన చిరు సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అమీర్అలి అన్నారుపి.ఏడుకొండలు మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయునిగా నా వృత్తి నేను నిర్వహిస్తూ అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు లో నా చేతనైన చిరు సహాయం అందివ్వటం ముఖ్యంగా సాటి మనిషికి సహాయం చేసినప్పుడు మనం పొందే ఆత్మ సంతృప్తి వెలకట్టలేనిది ఈరోజు మన సేవలని ప్రోత్సహిస్తూ మనం ఫౌండేషన్ నుండి భారత్ సేవరత్న నేషనల్ అవార్డు 2025 కి ఎంపిక కావడం మాకు మరింత భాద్యత పెంచింది అని అన్నారు షేక్. జానిపాష మాట్లాడుతూ డా.ఎ.పి.జే.అబ్దుల్ కలాం సేవా రత్న నేషనల్ అవార్డు 2025 కి ఎంపిక చేసినందుకు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కి సహకరించిన కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా శివలీల కి నా తోటి సభ్యులకు పేరు పేరున ధన్యవాదాలు అమీర్అలి సేవల స్ఫూర్తి తో నా వంతుగా సమాజసేవలో పాల్గొంటున్న మన నినాదం శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం తో భవిష్యత్తు లో నిస్సహాయులకు వృద్ధులకు నా వంతు సేవా చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని అన్నారు



## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని

–జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డిప్యూటీ తహసీల్దార్ అజిత్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందేలా నాణ్యమైనవిద్యనుఅందించాలన్నారు

–విద్యార్థులందరూ ఏకరూప దుస్తులను తప్పక ధరించాలిజిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా జమ్మిచే డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ఏకరూప దుస్తులను పరిశీలిం చారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. వారితో ఇంగ్లీషు పాఠ్యంలోని పేరాగ్రాఫ్‌ను చదివిం చారు. చాలా మంది విద్యార్థులు సరైన ప్రతిభ చూపలేక పోవడంతో, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని,తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కూడా విద్యార్థులకు మంచి ప్రావీణ్యం కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తప రిచారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయ




## జాతీయ ఓబీసీ మహాసభలో మాట్లాడుతున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట గోవా రాష్ట్రంలో ఆగస్టు 7న గురువారం అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించినట్లు తెలిపారు. మహాసభ లో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి కుల గణన చేపట్టి బిసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టి నివేదికను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను బిజెపి ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా గోవా లో జరుగుతున్న ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జీ చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మరుపల వీరస్వామి, మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య మీరాల కుమారస్వామి, కంచ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చలో మధిర ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయండి........మధిర నియోజకవర్గ వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు మధిర పట్టణం లో గల స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా యం ఎస్ పి మధిర మండల అధికార ప్రతినిధి ఇరుగు పుల్లారావు మాదిగ పత్రిక ముఖంగా మాట్లాడుతూ.




వికలాంగులుకు 6000, పెన్షన్ పెంచాలని వృద్ధులకు 4000, పెన్షన్ పెంచాలని ఆగస్టు 13న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే మహా గర్జన సభను విజయవంతం చేయటం కొరకై మధిర నియోజవర్గ స్థాయి పెన్షన్ దారుల సన్నాహక సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు వికలాంగులు వృద్ధులు పెన్షన్ దారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

## కట్ట మైసమ్మ తల్లి బోనాలు, నాగ ప్రతిష్ట లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 07 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బోరంపేట్ లోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి నాగ ప్రతిష్ఠ, బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత



శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవ శ్రావణమాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు వెంబడి బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ్య సర్గారి బీమ్, సత్తిరెడ్డి, వెంకటేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, మోహన్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, సాయి ముదిరాజ్, బాలకృష్ణ, అంతమొల్ల కిట్టు, గడీల బాబు, గడీల రవి, శ్రీకాంత్, తలారి సాయి, రవి రాజ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలకు ఎమ్మెల్సీ కి ఆహ్వానాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 07 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

ఉద్యమకారులు యాది లేరా??టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపోల్ రామ్ రెడ్డి హైదరాబాద్ ఆగస్టు 7 చిక్కడపల్లి ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రం అంటేనే త్యాగాలు పోరాటాలు అలాంటి పోరాటాలు చేసిన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారులు యాది.లేరా అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపోల్ రామ్ రెడ్డి అన్నారుగురువారం జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం చిక్కడపల్లి కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అనేకమంది ఉద్యమకారులు త్యాగాలు చేశారని మీరిచ్చిన హామీ ప్రకారం వెంటనే హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల వెంకటస్వామి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ వెంకట్ మల్లయ్య.శంకర్రావు అంజలి ధనలక్ష్మి కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి సుచరిత లావణ్య సుజ్జి.బాలలక్ష్మి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ చేసిన బొగ్గుల గోవర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ప్రభుత్వ జడ్ పి ఎహె ఎస్ ప్రాథమికున్నత పాఠశాల నందు, రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి సహకారంతో సుమారు 20వేల రూపాయల నోటు పుస్తకాలను బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థిని విద్యార్థులకు ఇలా సహాయం చేయటం ఎంతో ఆనందాన్నిస్తుందని ప్రతి ఒక్కరు ఇలాగే ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వెర్రుపాలెం మండలం క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ బూస్పల్లి వెంకటరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బూసుపల్లి జగన్మోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 08 ఆగస్ట్ 2025

# ప్రజా సమస్యలకై జనం లోకి బీజేపీ.

బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బోంగోని సురేష్ గౌడ్. మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్ :07::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, ధర్మారం గ్రామం, పిట్టలగూడెం, అను (ఆమ్లెట్ గ్రామం)లో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బొంగోని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో, బిజెపి పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతన, గూడెం ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో ఉద్యమం చేసైన సరే తగిన పరిష్కారం చేపడతామని, గురువారం నాడు ప్రజా సమూహంలో తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతు, ధర్మారం గ్రామం పిట్టల గూడెంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల ముచ్చట పక్కన పెట్టు, కనీసం ప్రస్తుతం వారికి ఉండడానికి ఇల్లు లేక గుడిసెల్లో జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇట్టి ప్రదేశం లో జీవనం సాగిస్తున్న ప్రజల కుటుంబాలలో పాము కాటుకు గురి కానీ కుటుంబం అంటూ ఎది లేదనీ, అలాగే







మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తుంటే, కాలనీ వాసులు వారి చిన్న చిన్న పిల్లలు రోగాల పాలవుతున్నారని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మరుగు దొడ్లు మంజూరు చేపించినప్పటికీ, ఈ కాలనీ వాసులకు ఇవ్వలేని దుస్థితి నెలకొనడం బాధాకరమని, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కనబడటం లేదా అని మండిపడ్డారు. పిట్టల గూడెం ప్రజల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షాన ప్రజల తరపున వారికి అండగా బీజేపీ పోరాడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఆ గూడేమునకు వెళ్ళే రహదారి అధ్వానంగా తయారై, కంకర వేసి ఆరు సంవత్సరాలైనా, నిత్యం ప్రమాదాలకు గురై నానా అవస్థలు పడుతున్నారని, వెంటనే తారు రోడ్డును వెయ్యాలని డిమాండ్ చేశారు. తదనంతరం గూడెం వాసులతో కలిసి వారి గుడిసెలో భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా చీకటితో యుద్ధం చేయాలంటే చీకటిలోకే వెళ్లాలని, ఇక్కడ ప్రస్తుత సమాజంలో బలహీనుని నిజం కంటే బలవంతుని అబద్దానికి విలువ ఎక్కువ అనే వాస్తవం కనిపిస్తుందని, అందుకే నిజం ఎప్పుడు ఓడిపోతుందని అనుకుంటున్నారేమో, అట్టి నిజం ఒడిపోకుండా, బలవంతుని అబద్ధానికి ఆనకట్ట కట్టి నిజాన్ని నిర్భయంగా నిలదీసి, ప్రజలకోసం ప్రత్యేకంగా ముందుండి ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని వారికి బరోసాను ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి మద్దూరు మండల నాయకులు కూరెళ్ల కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బియ్య రమేష్, నారదాసు సందీప్, బండి శ్రీహరి, వినయ్, సిరిమల్లె సురేష్, ఏలూరి శివ, రవి, బొల్లు రాజు, ప్రశాంత్, సాయి కిరణ్, సాయి, మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల29 జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు, ఉద్యోగ సంఘాలతో సమాలోచనలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత క్రీడా దిగ్గజం ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో జరుపుకోవాలన్న ఉద్దేశంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎస్.ఎ.టి) విస్తృత కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. ఈ నేపథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోనీ బాలాదేవి అధ్యక్షతన, ఉద్యోగ సంఘాల నేతలతో సమాలోచనలు నిర్వహించబడ్డాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. “ఆగస్టు 29 న జరిగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొనాలి. వారు వివిధ క్రీడా కార్యక్రమాలలో భాగస్వామ్యమవుతూ స్పోర్ట్స్ కల్చర్‌ను పెంపొందించాలి,” అని సోనీ బాలాదేవి అన్నారు. ఈ సమావేశంలో డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్వర్, షేక్ హుస్సేనీ (ముజీబ్), రంగారెడ్డి జిల్లా టిజిఒ అధ్యక్షులు డా. రామారావు, డా. శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఫైనల్ శిబిర నివేదిక %-% ఫైర్ ఫ్లేస్ ఉన్నత లక్ష్యాలకు మార్గ నిర్దేశం చూపును. కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో “బాయ్స్ ఫర్ చేంజ్ %-%పర్ ఫ్లేస్” పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయులు బసప్ప. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ వారు,ఆగస్ట్ 7, 2025:బాలికల సాధికారతపై దృష్టి పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వాయిస్ 4 గర్ల్స్, ఇప్పుడు బాలుర కోసం కూడా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు మరియు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప అన్నారు. ఈ క్రమంలో కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో “బాయ్స్ ఫర్ చేంజ్ %-%పర్ ఫ్లేస్” పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది. వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే కాదు,బాలురలోనూ తలెత్తాలి. బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు పురుషులుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం బాలుర కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందారు. ఈసారి కొత్తపల్లి పాఠశాలలో జరుగుతున్న శిబిరానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఓంకార్ మినియార్ సమర్థవంతంగా నాయకత్వం వహించగా,ఐదుగురు కౌన్సిలర్లు మోహన్ కృష్ణ,రాహుల్ యెల,ఈ. జోగేశ్వర్,శివ శంకర్,షేక్ అర్షద్ చురుకుగా పాల్గొంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప శిబిరానికి మార్గనిర్దేశనం చేసి,ప్రోత్సాహం అందిస్తున్నారు. విద్యార్థులకు లింగ సమానత,మానసిక ఆరోగ్యం, సంబంధాలు,హక్కులు,%%బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చలు, సమూహ చటువాట్లు మరియు ఆటల ద్వారా శిక్షణగా ఇవ్వబడుతోంది. ప్రతి రోజూ విద్యార్థులు ఎనర్జైజర్ ఆటలతో ప్రారంభించి, అనుభవాలను పంచుకునే సెషన్లు మరియు ఆలోచనను ఉద్రేకపరచే చర్చల్లో పాల్గొంటున్నారు. ఈ క్రియాకలాపాలు బాలురలో స్వీయ అవగాహన పెంపొందించడమే కాకుండా సమానత్వంపై దృక్పథాన్ని నిర్మించడంలో సహాయపడుతున్నాయి. వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్ అనుషా భరద్వాజ్ ఇలా వ్యాఖ్యానించారు:“బాలురూ వాయిస్ శిబిరాల్లో పాల్గొన్నప్పటి నుంచి తమ చుట్టూ ఉన్న లింగ వివక్షను ప్రశ్నించడం మొదలుపెట్టారు. ‘అబ్బాయిలు ఏడవకూడదు’,అమ్మాయిలు వంటింట్లో ఉండాలి’ వంటి రుఢీబద్ధమైన అభిప్రాయాలను తిరస్కరిస్తున్నారు. ఈ మార్పు చూడడం గర్వకారణం.”శిబిరం ముగింపు కార్యక్రమంలో, విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను సృజనాత్మక ప్రెజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శిస్తారు. అనంతరం వారందరికీ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయబడతాయి. ఈ విధంగా, వారు లింగ సమానత కోసం పోరాడే యువ అంబాసిడర్లుగా ఎదిగే దిశగా ముందడుగు వేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.





# కాటమయ్య కిట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో ఎక్సైజ్ రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సిఐ అధ్యక్షన జరిగిన బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్లపంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మాజీ సింగల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య మోగుదాల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గీత సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్ నాయకులు బొడిగె ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గంగాపురం నరహరి రాచకొండ నరసింహ గౌడ్ చేగురీ దేవేందర్ దేశగోని రమేష్ యాదవ్ ఎక్సైజ్ ఎస్సైలు శివకృష్ణ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలమాకుల నరసింహ మదగోని శేఖర్ జాల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం రామిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ముందస్తుగా రక్షబంధన్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీలను మర్రిగూడ మండల తహసిల్దార్



జక్కర్తి శ్రీనివాస్ ,ఎంపీడీవో మున్నయ్య ,ఎంఈఓ శ్రీనివాస్ ఎస్ఐ. కృష్ణారెడ్డి లకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో రక్షాబంధన్..

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప సమక్షంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు నరేందర్,రఘు బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు రాఖీలు కట్టించి, చాక్ లేట్లు పంచి ఘనంగా ముందస్తూ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప మాట్లాడుతూ హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిణి శ్రావణ పౌర్ణమి రాఖీ అని పిలుస్తారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ రక్షా బంధన్ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ పర్వదినాన ప్రతి గ్రామంలో ఉన్న సోదరీమణులంతా తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారని సూచించారు. ఒకప్పుడు ఉత్తర భారతానికే ఈ వేడుకలు క్రమంగా దేశమంతటా వ్యాపించాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రక్షా బంధన్ వేడుకలను జరుపుకుంటారు. తమ అన్నదమ్ములకు,అక్కాచెల్లెళ్లు కచ్చితంగా రాఖీ కట్టి రాక్షణగా ఉండాలని ఈ రాఖీ కడతారని అన్నారు. ముఖ్యంగా రాఖీ అంటే రక్షణ అని అర్థం. రక్షా బంధన్ లో రక్ష అంటే రక్షించడం,బంధన్ అంటే సూత్రం అని అర్థం అని తెలిపారు. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం(రక్షా బంధన్) కడతారు. తమ సోదరులందరూ ప్రతి ఒక్క పనిలోనూ విజయం సాధించాలని కోరుతూ.. వారు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ ఎర్రని దారాన్ని తయారు చేసి చేతికి కడతారని వివరించారు. అదే సమయంలో వారికి ఏదైనా తీపి పదార్థం తినిపించి,వారి నుదుట వీర తిలకం పెడతారు. అనంతరం హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారని తెలిపారు. సోదరులు సైతం తమ సోదరికి జీవితాంతం ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారు. అంతేకాదు వారికి నచ్చిన బహుమతులను సైతం అన్నా, తమ్ముళ్లు ఇస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉన్నారు.








RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## చేనేత కుటుంబానికి చేయూత

తిరందాసు జగన్నాథ్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీలోని నిరుపేద, వికలాంగురాలు,చేనేత కార్మిక కుటుంబం అయినటువంటి మెరుగు సత్యనారాయణ గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం తోటి మంచానికి పరిమితమైన పరిస్థితిలో అతని భార్య క్రిందపడి కాలు విరిగి ఆమె. వీరికి సేవ చేసేవారు లేక పుట్టు పోలియోతో మెరుగు అమృత, వికలాంగురాలైనటువంటి వారి అమ్మాయి .ఇరువురికి సేవ చేయడం జరుగుతుంది.ఇట్టి పరిస్థితిని చూసినటువంటి లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ సభ్యులు స్పందించి చేనేత కుటుంబానికి చేయూత అనే కార్యక్రమాన్ని తీసుకొని సభ్యులు మేమున్నామంటూ కుటుంబానికి సరిపడా కిరాణా సరుకులను, నగదును అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని అన్నారు. చేనేత కార్మిక కుటుంబం పరిస్థితి వివరించగానే లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా సభ్యులు స్పందించి ప్రతి ఒక్కరు సేవా తత్పరతను చాటినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ కార్యదర్శి ఎండి.అతహార్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య,జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్, కటకం ప్రశాంత్, గోపగోనీ లక్ష్మణ్, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వేముల నరసింహ, సంపూర్ణ చారి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## సమాజం పట్ల చెట్ల పెంపకంలో విద్యార్థులకు అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం పచ్చదనంతో వెళ్ళు విరవాలని సదుద్దేశంతో చౌటుప్పల్ పురపాలక సంఘం సౌజన్యంతో త్రినిటీ విద్యార్థులు పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ ప్రాంగణం నందు, వేల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఈ దశ నుంచే సమాజం పట్ల అవగాహన చెట్ల పెంపకంలో మెలకువలు నేర్పడం త్రినిటీ విద్య సంస్థకే సాటి ఎవరూ లేరని ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం అని అన్నారు. కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పురపాలక కాంగ్రెస్ ఇంచార్జ్ సుర్వి నరసింహగౌడ్ బస్టాండ్ ఇన్చార్జ్ టిఎస్ఆర్టిసి అధికారులు పట్టణ ప్రముఖులు విద్యార్థినీ విద్యార్థులు త్రినిటీ సంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు ప్రిన్సిపల్ కం డైరెక్టర్ ఉజ్జీని మంజుల పాల్గొన్నారు.

## తేదీ:07.08.2025న్యూ ఢిల్లీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావుప్రజాగొంతుక/ కేసముద్రం /ఆగస్టు/ 7 న్యూ ఢిల్లీ లోని పార్లమెంట్ హౌస్ నందు లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లిమహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన లికేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావులివారితోపాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు...



## మా బీసీ సోదర సోదరీమణులకు 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి: ఎంపీ రవిచంద్ర



ప్రజాగొంతుక /హైదరాబాద్/ ఆగస్ట్/ 7 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతన్నలు,చేనేత కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే దేశానికి “రోల్ మోడల్”,”రేర్ మోడల్ “అని గొప్పగా ప్రకటించుకున్నదే తప్ప,శాస్త్రీయ పద్ధతులు పాటించలేదని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ఒకే ఒక్క రోజులో శాస్త్రీయంగా,నిబద్ధతతో, చిత్తశుద్ధితో సర్వే జరిపించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిపించిన సర్వే తప్పులతడకగా ఉందని బీసీలు లెక్కలతో సహా వివరించి ఉద్యమించడం జరిగిందన్నారు.బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 24లక్షలు తక్కువ చేసి చూపిందని,52%గా ఉన్న జనాభాను 46 శాతమే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,విప్ దీవకొండ దామోదర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవితలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో చిత్తశుద్ధి లేకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చి హడావుడి చేశారన్నారు.ప్రత్యేక రైలులో తెలంగాణ నుంచి ఢిల్లీకి వచ్చిన వారెందరో, ధర్నాకు హాజరైన వారెంత మందో,ఎందుగురించి వచ్చారో,ఆ “హైడ్రామా”దేనికోసమో,వారి ఆర్భాటం ఎందుకో ఆ పార్టీ నాయకులకే తెలియని పరిస్థితి అన్నారు.ఈ ధర్నాకు ఆ పార్టీ అధి నాయకులు రాహూల్,ప్రియాంకాగాంధీలు హాజరు కాలేదని,రాజ్యాంగం 9వ షెడ్యూల్ ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రపతికి కనీసం విజ్ఞప్తి కూడా చేయలేదన్నారు.కాంగ్రెస్ ధర్నా వల్ల తెలంగాణకు, బీసీలకు ఒరిగిందేమీ లేదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన 432 హామీలను నెరవేర్చలేక,చాత గాక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ను, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించడమే ఒక పనిగా పెట్టుకున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.నోటికొచ్చిన వాగ్ధానాలు చేసి,మోసపు,మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,వాటి అమలు గురించి బీసీలు,అన్ని వర్గాల ప్రజల నుంచి వత్తిడి పెరగడంతో ఆ పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎంపీ రవిచంద్ర అన్నారు.చట్టసభల్లో మహిళలు,బీసీలకు 33% రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీలో కేసీఆర్ 2014లోనే తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు మరోసారి గుర్తు చేశారు.ధర్నాలు,డ్రామాలు, బీఆర్ఎస్ నాయకులపై అనవసరమైన ఆరోపణలకు రేవంత్ రెడ్డి స్వస్తి చెప్పి బీసీల 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై దృష్టి పెట్టాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.ఇందుకు గాను కాంగ్రెస్ అధిష్టానం ద్వారా ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి తెచ్చి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టించాలని, దీనికి తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా రిజర్వేషన్స్ అమలు పర్చాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.





## అజిత్ ఎంటర్ప్రైజెస్ ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్

గ్రామ పెద్దల ఆధ్వర్యంలో... అజిజ్ ఎంటర్ప్రైజెస్ గ్రాండ్ ఓపెనింగ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ చేతిలో మీదుగా... అజీజ్ ఎంటర్ప్రైజెస్ గ్రాండ్ గా ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కావలి దశరథ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి లింగం ముదిరాజ్, బిస్మిల్లా ఖాన్, అంజాత్ ఖాన్, బాబర్ ఖాన్, చాన్ పాషా, నయీం ఖాన్, జాబేర్ ఖాన్, షరీఫ్ ఖాన్, సాదిక్, తహర్ ఖాన్, షేక్ ఫరీద్, మాజీ వార్డ్ మెంబర్లు నాయకులు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఢిల్లీ నుండి హైదరాబాద్ కు బయలుదేరిన... డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి

మహేశ్వరం నియోజకవర్గం బీసీ నాయకులతో ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న.. డైనమిక్ లీడర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బీసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కందుకూరు మండల మాజీ యూత్ ప్రెసిడెంట్,డైనమిక్ లీడర్ దంతాజీ నరసింహ చారి మాట్లాడుతూ... దేశంలోనే మొదటిసారిగా మా తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనన చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చారన్నారు. ఈ 42 శాతం రిజర్వేషన్ ని కేంద్రం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచే విధంగా చట్టం చేయాలన్నారు. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి తో పాటు సీనియర్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతున్నట్టుగా పేపర్ ప్రకటన ద్వారా తెలియజేసిన డైనమిక్ లీడర్ దంతాజీ నరసింహ చారి






## పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జెడ్పిహెచ్ఎస్ రామాజీపేట ఉన్నత పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు జరిపారు రాఖీ పండగ అన్నాచెల్లెల బంధానికి ప్రతీక అని, నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి రక్ష అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గజ్జల నరేందర్ అన్నారు. ఇందులో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్, కిరణ్, రమ, జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాపరెడ్డి అటెండర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 08 ఆగస్ట్ 2025

## జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన... సమత ప్రకాష్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో... జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ... చేనేతలకు, నేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ నాగరికత ప్రగతిలో చేనేతకు విశిష్టమైన స్థానం ఉందని, ప్రజా ప్రభుత్వం చేనేత పునరుజ్జీవం కోసం, చేనేత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం పని చేస్తోందని ఒక సందేశంలో అన్నారు.చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు, నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.






## విద్యార్థులకు స్కూల్ డైరీలు అందజేసిన హిందీ టీచర్ పద్మజ

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తమ రోజువారి విద్యావిషయక అంశాలు గుణాత్మకంగా నిర్వహించుకునేందుకు దైనందిని పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు పద్మజ గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు సురేష్, పద్మజ ,రామకృష్ణ లు రోజువారీగా విద్యార్థులు తమ పాఠశాల డైరీ ని ఎలా ఉపయోగించాలో స్టూడెంట్ ప్రొఫైల్, లీవ్ రికార్డ్ ,స్కూల్ సర్కులర్లు, ఫార్మేటివ్ అసెస్మెంట్, సమ్మె టు అసెస్మెంట్, టైం టేబుల్ రోజువారి ఇంటి పనులు, ప్రాజెక్టు ఆధారిత పనులు తదితర పాఠ్యాంశ అంశాలు విద్యార్థులు డైరీలో ఎలా పొందుపరచాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీడీవో అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన పొడిశెట్టి ప్రేమ్ కుమార్ ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వారి అమ్మ పొడిశెట్టి సుగుణ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం విషయం తెలుసుకున్న ధర్మసాగర్ మండల ఎంపీడీవో కె.అనిల్ కుమార్ విచ్చేసి సుగుణమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట ధర్మసాగర్ మండల ఎంపీవో అఫ్జల్, సూపర్డెంట్ రామ్మోహన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మేజర్ కాల్వలో ఈతకు వెళ్లి వీఆర్ఓ అంజాత్ మృతి

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 07 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బంగారిగడ్డ కి చెందిన అంజద్ వ్యక్తిగా గుర్తింపు.ప్రస్తుతం దేవరకొండ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహణ.సంఘటన స్థలానికి చేరుకున్న మిర్యాలగూడ రూలర్ పోలీసులు...మునిగే స్థితిలో కూడా లేని కాలువలో శవమైతెలడంతో పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్న కుటుంబ సభ్యులుపోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## యోగ ధ్యాన కేంద్రంలో భక్తుల భగవాన్ నామ స్మరణ

అర్ధ చాతుర్మాస వ్రత దీక్షా కార్యక్రమాలకు విశేష స్పందన విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో వేడుకలు షాద్‌నగర్, ఆగస్టు 7(ప్రజా గొంతుక) విజయనగర్ కాలనీలోని పతాంజలి యోగ ధ్యాన కేంద్రంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో అర్ధ చాతుర్మాస వ్రత దీక్షా ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ 29వ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం జరిగిన హెూమ, పూజా కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హెూమాల వేడి, పూజల పవిత్రత, భజనల సంగీతంతో యోగ కేంద్రం ఆధ్యాత్మికతతో నిండిపోయింది.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే హెూమాలు, విశేష పూజలు, ధ్యాన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. జ్ఞాన ప్రవచనాలు శ్రోతలను ఆధ్యాత్మిక చైతన్యంతో నింపుతున్నాయి.ఈ కార్యక్రమాలను మండలి అధ్యక్షులు శ్రీ స్వరాజ్ బాబు, శ్రీ నిర్వికల్పానంద స్వామి సారథ్యం వహిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో అజయ్ నటరాజ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, డిస్కో శ్రీనివాస్, మానపాటి విజయరత్నం, జనార్ధన్, వెంకటేశం, నక్క నరసింహులు, మాణిక్యం, రాములు, లక్ష్మయ్య, మురళి, సత్యనారాయణ, మండలి సభ్యులు, భక్త మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ వ్రత దీక్షా ఉత్సవాలు సెప్టెంబర్ 8, 2025 వరకు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరినీ ఈ ఆధ్యాత్మిక పథంలో భాగస్వాములయ్యేలా వారిని ఆహ్వానిస్తున్నారు.హెూమ-యజ్ఞాల్లో పాల్గొనదలచిన దంపతుల కోసం:రూ.2900/- చెల్లించిన దంపతులకు హెూమ సామగ్రి, యజ్ఞ సంబంధిత అవసరాలన్నీ నిర్వాహకులచే అందించబడతాయి. వారి పేరుతో విచ్చేసే భక్తులకు అన్నదానం కూడా ఏర్పాటు చేయబడుతుంది. వివరాలకు సంప్రదించండి:93926 10983 / 99081 2949






## హర్ ఘర్ తిరంగా (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) తిరంగా యాత్ర

కుత్బుల్లాపూర్ ఆగస్టు 07 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని పార్టీ కార్యాలయం లో జరిగిన హర్గర్ తిరంగా జిల్లా కన్వీనర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ....స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు దేశ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర. ఇతర దేశభక్తిపూరిత కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలి అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందన్నారు.మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మనిర్భర్ భారత్ కు నిదర్శనం ప్రతి పౌరుడికీ ఇది గర్వకారణమన్నారు.ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు."హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని.. పేద, ధనిక, చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ని.. కాలనీలో, సొసైటీలో ఒక ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగిరితే, తర్వాత అన్ని ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరడం కనిపిస్తుందని.. అంటే హర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాకం వైభవాన్ని ఇనుమడింపచేసే ఒక ప్రత్యేక పండుగఅనిఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతున్ది ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర చారి, హర్గ ర్ తిరంగా జిల్లా కన్వీనర్లు ఉడుత నవీన్ శివానంద్ శ్రీనివాస్ గౌడ్ విజయ భవాని మంజులవాణి లు పాల్గొన్నారు.



## అప్పు తీర్చమన్నందుకు కిడ్నాప్, హత్యాయత్నం

రహదారి ప్రమాదంతో బయటపడిన ఘటన %-% ముగ్గురు అరెస్ట్ రాజేంద్రనగర్, ఆగస్టు 7 (ప్రజా గొంతుక): అప్పు తిరిగి ఇచ్చేదిలేదని ప్రశ్నించిందన్న కోపంతో ఓ మహిళను కిడ్నాప్ చేసి హత్య చేయాలని యత్నించిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో వెలుగులోకి వచ్చింది. మారుతి ఎర్టిగా వాహనంలో ఆమెను బలవంతంగా తీసుకెళ్తుండగా జరిగిన ప్రమాదంతో ఈ దుర్మార్గపు వ్యవహారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల కథనం ప్రకారం%-% చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే గ్రామానికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్‌కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇవ్వలేకపోయిన విజయ్ గౌడ్ %-% పద్మజపై పగపట్టి ఆమెను హత్య చేసేందుకు కుట్రపన్నాడు.ఈనేపథ్యంలో... ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్తకు బట్టలు తీసుకెళ్లేందుకు పద్మజ వెళ్లారు. భర్తకు పండ్లు తెచ్చేందుకు ఆసుపత్రి బయటకు వచ్చిన సమయంలో... విజయ్ గౌడ్, అతడి మిత్రులు వెంకటేష్, సాయి కలిసి కారులో వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి ఎక్కించారు.కారు నడుపుతూ విజయ్ గౌడ్, దారిలో పద్మజను బెదిరించారు. ఆమె పారిపోవడానికి ప్రయత్నించగా, ముగ్గురు కలిసి దాడికి పాల్పడ్డారు. అంతలోనే శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో... బీఎండబ్ల్యూ వాహనాన్ని ఢీకొనడంతో కారు లోపలే గందరగోళం నెలకొంది. ఈ ప్రమాదంలో పద్మజకు గాయాలయ్యాయి.వెంటనే ఎయిర్‌పోర్ట్ పోలీసులు వచ్చి బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. పూర్తి విచారణ కొనసాగుతోంది.



## రేషన్ కార్డుల మంజూరులో దలారీ పాలన ఆకుల శ్రీవాణి?

తెలంగాణలో న్యాయం ఎక్కడ? సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ లో సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల మంజూరు పూర్తిగా దలార్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ యంత్రాంగం చేతులెత్తేసినట్లే కనిపిస్తోంది. ప్రత్యేకించి ఒక వర్గానికి మాత్రమే రెడ్ కార్పెట్ వేసినట్టు, మరొక వర్గం అసలైన లబ్ధిదారులు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.ఇంతటి సంక్షేమ పథకాన్ని కూడా ఓటు బ్యాంక్ రాజకీయానికి తాకట్టు పెట్టడం దురదృష్టకరం.అదనంగా, కనీసం ఫుడ్ సప్లై ఆఫీసర్ల వద్ద.ఒక డివిజన్ నుంచి ఎంతమంది అప్లై చేసారు?ఎన్ని మంజూరయ్యాయి?ఎన్ని తిరస్కరించబడ్డాయి? వాటి కారణాలేంటి?అనే సమాచారం ప్రజలకు అందుబాటులో లేకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇలా జరిగితే ప్రజలు న్యాయం ఎక్కడ ఆశించాలి?సరూర్నగర్ డివిజన్‌లో అసలైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు వచ్చేంతవరకు నేను మౌనంగా ఉండను.దలారీ వ్యవస్థను కట్టడి చేసి, ప్రజల కోసం పోరాడటమే నా ధ్యేయం.ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించకపోతే ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సోదరులు బైరపాక రమేష్ తండ్రి బైరపాక మోని (60) గురువారం మరణించగా ఇట్టి విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులు రమేష్. రవిలను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సలహాదారు లు తాటికాయల కొమురయ్య, బైరపాక జీవన్, బైరపాక మనోజు, కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ దారుల మహా గర్జన

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 07 (ప్రజాగొంతుక) : వికలాంగుల పింఛన్ దారుల మహా గర్జన సదస్సుకు ప్రతి ఒక్కరు తరలి రావాలని విహెచ్ పి ఎస్ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగుల ఆత్మబంధువు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల, చేయూత పింఛన్ దారుల గర్జన సదస్సుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి. చేయూత పింఛన్ దారులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ పకీర్ సాబ్, వెంకటేష్ ,రాజు, సాయిబాబు, రవీందర్ రెడ్డి, ఆరిఫ్, రమేష్, రాము, వినోద్, కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకెన్నో ఆశలు కలిగించిన కళ్యాణలక్ష్మి

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్పథకం అమలులో భాగస్వామిగా యువ నాయకుడు తోకల మురళీకృష్ణ షాద్‌నగర్, ఆగస్టు 7 (ప్రజా గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకంగా కొనసాగుతున్న కళ్యాణలక్ష్మి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యువ నాయకుడు తోకల మురళీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ“ఆడపిల్లల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు ఆర్థికంగా నలుగిపోవడం చాలా సాధారణం. అలాంటి కుటుంబాలకు భరోసాగా ఈ కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తోంది. అభ్యర్థన చేసుకున్న ప్రతి అర్హ కుటుంబానికి తప్పకుండా మంజూరు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం” అని పేర్కొన్నారు.యువ నాయకుడు తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ “ఈ పథకం ప్రతి అర్హ వ్యక్తి వరకు చేరాలని కృషి చేస్తున్నాం. సమాజానికి ఉపకారపడే విధంగా ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకుంటున్నాం” అని చెప్పారు.కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బస్తీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీనమోని మహేందర్ కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని వింజమూర్ గ్రామానికి చెందిన బీనమోని మహేందర్ ఇటీవల పురుగుల మందు సేవించి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ ఆయన రెండు రోజుల క్రితం మృతి చెందాడు.ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ గురువారం మహేందర్ కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తాను అన్నివిధాలుగా అండగా నిలుస్తానని ఆయన భరోసా కల్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నందిగామ నరసింహ నేతృత్వంలో ఢిల్లీలో బీసీ హక్కుల కోసం కోళ్లపడకల్ నేతల పోరాటం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ ఆధ్వర్యంలో కోళ్లపడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నేతలు హరికిషన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ గౌడ్ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.విజయవంతంగా కార్యక్రమాన్ని ముగించుకుని ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.




# రాజధాని లో ధర్నా చేసిన భీమారం కాంగ్రెస్ పార్టీ నాయకులు

బి సి 42%రిజర్వేషన్ కోసం ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా లో పాల్గొన్న నాయకులు భీమారం మండలానికి చెందిన బీసీ నాయకుడు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కొక్కుల నరేష్ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొని తన వంతు బిసి ల 42 శాతం రిజర్వేషన్ కోసం మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చౌక్ లో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నివాసంలో ప్రత్యేకంగా ఎంపీ ని కలిసి బీసీ రిజర్వేషన్ బిల్లుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇంకా బీసీ ధర్నా కీ వచ్చి బీసీ ప్రజలకు మద్దతు తెలిపిన సందర్భంగా భీమారం మండల బీసీ ప్రజల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో చెన్నూరు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.








# కోతుల దాడులు, వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 7 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని దైనం పెల్లి సాంబయ్య అనే వ్యక్తిపై కోతుల గుంపులు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాంబయ్య తన ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా ఒక్కసారి 20 నుండి 30 కోతులు ఆయనపై విరుచుకుపడి విచక్షణ రహితంగా కరిచినట్లు తెలిపారు. అక్కడే ఉన్న మహిళలు గట్టిగా అరవడంతో కోతులు పారిపోయినట్లు తెలిపారు. అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా చేయాలని కోరారు. అదేవిధంగా కుక్కల బెడద కూడా ఉన్నట్లు తెలిపారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సివిల్ వివాదాలు పోలీసులు జోక్యం చేసుకోరాదు ప్రజా గొంతుక ఆగస్టు 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:గడపగడపకు జెండా ఎగరవేస్తూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు న్యాయవాది ఊయిక రవి పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రెస్ క్లబ్ నందు సోడే శ్రీను అధ్యక్షతన జరిగిన ఆదివాసి సేన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తదనంతరం నూతల మండల అడహక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అనంతరం స్థానిక ములకలపల్లి తాసిల్దార్ గన్యా నాయక్ కి కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని అలాగే పంచనామ చేసి ఆదివాసీలకు స్వాధీనం చేయాలని,ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు గిరిజనులకు అలాగే గిరిజనులకు గిరిజనేతరులకు గొడవ జరుగుతున్నప్పుడు,కోర్టులలో కేసులు నడుస్తున్నప్పుడు,క్రిమినల్ కేసులు నమోదు చేయరాదని,ఇది సివిల్ వివాదం కింద వస్తుందని పోలీసులు జోక్యం చేసుకోరాదని,అనేక కోర్టు ఉత్తర్వులు, సర్కులర్లు,జీవోలు ఉన్నాయని దానికి అనుగుణంగా సర్కులర్ జారీ చేయాలని అలాగే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎల్ టి ఆర్ నిబంధనలు పాటించలేదని,గిరిజ నేతరులకు ఇళ్లను కేటాయించి ఉన్నారని వాటిని వెంటనే రద్దుపరిచి అర్హులైన గిరిజనులకు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో నాయకులు కనితి వినోద్,కొండ్రు జంపన్న,వరస శ్రీను, కీసర విజయరావ్,కీసర నాగేష్,కొర్రి రామకృష్ణ,నాగరాజు,కనితి చిట్టి బాబు పోడియం ప్రసాద్ కుంజ పండు,సోడే రామారావు,సడియం వీరస్వామి,భకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ‘పొలంబాట ‘

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 7 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వ్యవసాయ భూముల వద్ద విద్యుత్ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని డి ఈ సౌమ్య నాయక్ అన్నారు మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలం బాట కార్యక్రమంలో భాగంగా శాయంపేట సెక్షన్ పరిధిలో ఉన్నటువంటి ఆరేపల్లి గ్రామంలో పర్యటించి వర్షాకాలం రైతులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సొంత నిర్ణయాలతో మరమ్మత్తులు చేయకూడదని ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిన విద్యుత్ లైన్ కేబుల్ తెగిన తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు కార్యక్రమంలో పరకాల డివిజన్ ఏఈ దేవేందర్ నాయక్, శాయంపేట ఏఈ చందులాల్ మరియు విద్యుత్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 07 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసీ శ్రీమతి శశిరేఖ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఏ ఏం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే గాంధీ పీపీఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానం అని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు మన పరిసర ప్రాంతాలను, కాలనీ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతు కాలనీ లలో ప్రశాంత వాతావరణం కల్పించుట కోసం పని చేస్తున్నారు అని, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రంగా చేస్తూ నిత్య శ్రామికులు గా పనిచేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేస్తారు అని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాడమే కాకుండా వారి ఆరోగ్యము, రక్షణ కూడా మన బాధ్యత అని పారిశుధ్య కార్మికులను,ఎంటమాలజీ, పారిశుధ్య సిబ్బంది ని కాపాడుకోవాలనే ధ్యేయం తో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు సహృదయంతో ఆరోగ్య పరిరక్షణకు పీపీఈ కిట్ల ను పారిశుద్ధ్య సిబ్బందికి అందచేయడం జరిగిందన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య భద్రతే మన భద్రత అని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ %ఖ్రాజు% కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్, టోపి మాస్క లు,శాని టైజర్లు, కొబ్బరి నూనె,సబ్బులు,షూస్,హాండ్ గ్లౌస్ లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయి అని, వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని తెలియచేసారు. మరియు విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. కిట్లను అందుకున్న కార్మికులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రంగస్వామి, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 08 ఆగస్ట్ 2025

# భారీ వర్షం.. అప్రమత్తంగా ఉండండి

శంషాబాద్ ప్రజలకు సూచనలు చేసిన యువనాయకుడు తోకల మురళీకృష్ణ



రాజేంద్రనగర్, ఆగస్టు 7 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యువ నాయకుడు తోకల మురళీకృష్ణ సూచించారు.అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని, విద్యుత్ స్థంభాలు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెరువులు, వాగులు, కుంటల వద్దకు సెల్ఫీల కోసం వెళ్లకూడదని హెచ్చరించారు.పాతవాటిల్లలో నివసించే వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలన్నారు. గ్రామాల మధ్యనున్న వంతెనలు భారీ వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్నందున అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు అధిక జాగ్రత్తలు పాటించాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో తనను నేరుగా సంప్రదించవచ్చని, ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కలశ స్థాపనతో ప్రారంభమైన సంతోషిమాత జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో త్రయాహ్నికంగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజా మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, మంటపరాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. ప్రత్యేకంగా జన్మదిన వేడుకల సందర్భంగా రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువంటి శివరామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నేడు ప్రత్యేకంగా వరలక్ష్మి వ్రతం తో పాటు ఉద్యాపన ఒడిబియ్యం, గోపూజ, పవళింపు సేవ, లలిత రుద్ర హోమం కార్యక్రమం లు నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, అశోక లక్ష్మి, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు...

# కనీస వేతనం అమలు చేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 7 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోగ్రామపంచాయతీలో పనిచేసే పారిశుధ్య సిబ్బందికి కనీస వేతనం రూ. 25వేల రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాశుద్ధ సిబ్బంది కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందికి కనీస వేతనము అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు మందకృష్ణ మాదిగకు ఆ వివరించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేసే పారిశుధ్య సిబ్బందికి తగిన ఆరోగ్య భద్రత , కనీస వేతనము ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనికోసం ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది జిల్లా కమిటీ నాయకులు మంద నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రత్యేక పూజలు నిర్వహించిన

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు07) సూర్యాపేట: పట్టణంలోని రెండో వార్డు కోమటికుంట లో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ గౌరయ్య, కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రమేష్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కుర్ర నర్సయ్య, తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

టిపిటిఎల్ఎఫ్ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు07) సూర్యాపేట: పట్టణంలోని, వివిధ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె, నరసింహారావు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను సమగ్రంగా చర్చిస్తూ, అధికారులను, ప్రజలను చైతన్యపరిచే విధంగా ఈ కరపత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. తగిన జీతాలు లేకపోవడం, కనీస జీవన స్థాయికి లోబడి ఉపాధ్యాయులు జీవించాల్సిన దుస్థితి ఉద్యోగ భద్రత లేకుండా, ఒత్తిడిలో, అస్థిరతలో ఉపాధ్యాయులు పని చేయాల్సిన పరిస్థితులు దాపురించాయయని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడితో, ఆరోగ్య సమస్యలతో ఇటీవల బహుళమంది ప్రైవేట్ టీచర్లు మృతిచెందిన ఘటనలు రోజురోజుకి ఎక్కువ అవుతున్నాయని వాపోయారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు మృతిచెందిన ప్రతి కుటుంబానికి కుటుంబానికి 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఇఎస్ఐ,పిఎఫ్ పెన్షన్, ఆరోగ్య బీమా పథకాలు అమలు చేయాలని,గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని చెప్పారు. ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యతతో ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అండగా నిలబడే విధంగా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ నాయకులు వెంకటరమణ, ఎస్, నరసయ్య,యూసుఫ్,నజీర్, యాదగిరి, ప్రవీణ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# చందానగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 07 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని మంజీర పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వికర్ సెక్షన్, శంకర్ నగర్, %ఖూ=% ఎనక్లేవ్, ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్, అర్జున్ రెడ్డి కాలనీలలో లో రూ.3 కోట్ల 33 లక్షల రూపాయల అంచన వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ. 3 కోట్ల 33 లక్షల రూపాయల తో మంజీర పైప్ లైన్ రోడ్డు, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు మరియు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# జాతీయ పతాకం మన గౌరవానికి ప్రతీక

ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటాలి బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు07) సూర్యాపేట ప్రతినిధి:జాతీయ పతాకం మన గౌరవానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం విభజన గాయాల స్మృతి దినం, హర్ ఘర్ తిరంగా, తిరంగా యాత్రలపై వారు ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా దేశభక్తిని ప్రదర్శించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం దేశభక్తిని చాటించడమే ప్రధాన ఉద్దేశ్యమని, ప్రతి ఇంటా జాతీయ గౌరవం చాటాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటి పై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించడం, గ్రామ, పట్టణాల్లో తిరంగా ర్యాలీలు, స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు జాతీయ జెండా, దేశ గౌరవంపై అవగాహన కల్పించాలన్నారు.సోషల్ మీడియాలో ప్రతిఒక్కరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ఫోటోలను హర్ ఘర్ తిరంగా హ్యాష్ట్యాగ్‌తో పోస్ట్ చేయలన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, మండలంలో హర్ ఘర్ తిరంగా, తిరంగా యాత్రలు విజయవంతంగా నిర్వహించేందుకు సంకల్పబద్ధంగా ముందుకు రావాలని కోరారు.అదేవిధంగా చేనేత కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లాలోని పేరుప్రఖ్యాతి గల చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తిస్తూ శాలువాలతో వారిని సత్కరించి ప్రోత్సహించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర మాల్సూర్ గౌడ్, కో కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి, సీనియర్ నాయకులు కర్నాటి కిషన్, చల్లమల్ల నరసింహ, కృష్ణయ్య, సులోచన, అనూష,బూర శకుంతల, శోభా, సీత, నాయకులు తదితరులు హాజరయ్యారు...



# ఎస్టీపీ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 07 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టీపీ లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికై చేపడుతున్న మరమ్మత్తు పునరుద్ధరణ పనులను జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టీపీ లైన్ లో తలెత్తిన సమస్య ను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నాం అని, ఎస్టీపీ లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని పరిశీలించిన తెలియచేసారు. ఎస్టీపీ లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, ఎస్టీపీ ఔట్ లెట్ ను సరిచేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప మరియు నాయకులు నాగరాజు, ఓ. వెంకటేష్, అక్బర్ ఖాన్, ఎల్లమయ్య, నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి, రాజు, యశ్వంత్, రాహుల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షం అప్రమత్తంగా ఉండండి! పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) పాండురంగారెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సాయంత్రం నుండి భారీ వర్షం కురుస్తోంది. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి.ప్రజలకు సూచనలు:పాత భవనాలలో నివసిస్తున్న వారు తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలి.విద్యుత్ స్తంభాలు, తడి కరెంటు పరికరాలు దగ్గర జాగ్రత్తగా ఉండాలి.వర్షపు నీరు చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పిల్లలు, వృద్ధులు, గర్భిణులు భద్రమైన చోట ఉండేలా చూడాలి.వాహనదారులు నెమ్మదిగా డ్రైవ్ చేయాలి, నీటిలో నడపరాదు. యువత %డ% స్వచ్ఛంద సేవా సంస్థలకు సూచన లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి.ఎవరైనా సహాయం అవసరమైన వారైతే సాయం అందించడంలో ముందుండాలి.అవసరమైతే వైద్య సాయం, రవాణా సౌకర్యం కల్పించడంలో సహకరించాలి.అత్యవసర సమాచారం కోసం:ఎటువంటి అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలి.(సహాయం చేయడం మానవ ధర్మం.. పాండురంగారెడ్డి



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్థానిక సంస్థ ఎన్నికల్లో గడపగడపకు బిజెపి నినాదం



ప్రజాగొంతుక పాపన్నపేట ఆగస్టు 7) మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు బిజెపి నినాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మాత్రమే నిధులు పంపిణీ చేయడం జరిగిందని కేవలం నరేంద్ర మోడీ గారు మరియు బిజెపి ప్రభుత్వం ద్వారా మాత్రమే నిధులు వచ్చి పల్లెలు ప్రగతి బాట పట్టాయని ఇప్పటివరకు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఇప్పుడు అధికారం అనుభవిస్తున్న కాంగ్రెస్ పార్టీలో పల్లెలను గ్రామపంచాయతీలను మరిచాయని అందుమూలంగా గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి నాయకులకు అధికారం అప్పగించినట్టయితే బిజెపి ఆధ్వర్యంలో పల్లెలు ప్రగతి బాట పడతాయని తెలియపరిచే ఉద్దేశంతో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గ్రామ గ్రామాన ప్రతి బూతులో కూడా ఈ యొక్క గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని చేయనున్నారు అందుకుగాను ఈరోజు పాపన్నపేట మండల కేంద్రంలో లాంచనంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు వాలుదాస్ మల్లేష్ గౌడ్ గారి చేతుల మీదుగా ప్రారంభించి ప్రతి గడపకు వెళ్లి మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రజలలో ఎక్కడికి వెళ్లినా బిజెపి పట్ల సానుకూల వాతావరణ ఉందని ఏ చిన్న కార్యక్రమం తీసుకున్న ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని రాబోయే కాలంలో స్థానిక సంస్థల నుండి మొదలుకొని అసెంబ్లీ ఎన్నికల వరకు బిజెపి హవా కొనసాగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం నరేష్ సీనియర్ నాయకులు నారాయణ సుధాకర్ ఇమ్మానియేల్ బి కొండ రాములు మండల ప్రధాన కార్యదర్శి గొల్ల నాగభూషణం లక్ష్మణరావు ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ కోలల మల్లేష్ భూమన్నల మల్లేష్ ఓబీసీ మోర్చాం మండల అధ్యక్షులు వడ్లభాగేష్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు గౌస్ బాషా బీజేవైఎం మండల అధ్యక్షులు జగదీష్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సున్నం పద్మ ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మండల నాయకులు సున్నం లక్ష్మణ్ సాయిబాబా సత్యనారాయణ తోట ఆనంతి విటల్ దుర్గయ్య ఏసు దుర్గేష్ వెంకట్ శంకరయ్య పెంటయ్య మాధవ రెడ్డి కోశాధికారి రాజేందర్ చంద్రయ్య సుంకరి కిష్టయ్య మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## రక్షబంధన్ కార్యక్రమానికి శ్రీకారం

ప్రజా గొంతుక (పాపన్నపేట ఆగస్టు 7 )సమాజ రక్షణలో పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని బీజేపీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పట్లోళ్ల మల్లిక పేర్కొన్నారు. గురువారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాపన్నపేట పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షబంధన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మిఠాయిలు తినిపించారు. మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సున్నం పద్మ, నాయకురాలు దివ్య, వడ్ల శైలజ, మహేశ్వరి, సరిత, రేణుక, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగాల యూనివర్సల్ కమ్యూనిటీ సెంటర్ ను వినియోగించుకోవాలి




ప్రజా గొంతుక ప్రతినిధి /ఆత్మకూర్ ఆగస్టు 7 :జ్యోతిర్లింగాల యూనివర్సల్, మీడియేషన్ కమ్యూనిటీ సెంటర్ ను తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు వినియోగించుకోవాలని మీడియేటర్ పోరండ్ల ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన పోరండ్ల ప్రభాకర్ ఇటీవల యూనివర్సల్ మీడియేషన్ సెంటర్ ను హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం అయిన ఆఫీసులో మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ప్రజల సంక్షేమం కోసం, భూములకు సంబంధించిన తగాదాల పరిష్కారాలు నిర్వహించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తపస్పల్లి రిజర్వాయర్ నీటి విడుదల.

## ప్రారంభించినజనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి.



ప్రజా గొంతుక కొమురవెల్లి : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం తపాస్ పల్లి రిజర్వాయర్ లోని నీటిని పార్టీ కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సుస్థిర పాలన సాగిస్తున్నారని తెలిపారు. తపాస్ పల్లి అత్యంత ఎత్తు ప్రాంతంలో ఉందని కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రిజర్వాయర్ నిర్మించిన సంగతిని గుర్తు చేశాడు. ప్రస్తుతం సరైన వర్షాలు లేకపోయినా ఈ ప్రాంత రైతులకు రిజర్వాయర్ నీటి విడుదల చేపట్టి రైతుల పంటలు ఎండిపోకుండా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అందుకే అభయ హస్తం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత, వివవికాసం, పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత రైతుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్రంలో పదేళ్లపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పాలన కొనసాగాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, ఏ కష్టం వచ్చినా ఈ ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, నర్మెట, బచ్చన్నపేట, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## కాలనీ సమస్యల పరిశిఖరానికి కృషి : కార్పొరేటర్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 07 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కె ఎన్క్లేవ్ కాలనీలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు విభాగాల సంబంధిత అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులతో కలసి గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ, బి కె ఎన్క్లేవ్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పాదయాత్ర చేయడం జరిగిందని, కాలనీలో ఉన్న సమస్యలను స్వయంగా పర్యటించి పరిశీలించడం జరిగిందని అన్నారు. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందజేత.



ప్రజా గొంతుక కొమురవెల్లి :మండలంలోని రాం సాగర్ గ్రామంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏసి రెడ్డి మాల్లారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున మెర్గోజు పద్మ కు 30 వేల మంజూరు చేక్కును అందజేయడం చేయడం జరిగినది. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి అనేది పేద ప్రజలకు ఒక వరమని సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు అక్కేనపల్లి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, ఇందిరమ్మ కమీటి అధ్యక్షుడు గంగుల అయిలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వినూత్నంగా రక్షా బంధన్.

## చెట్లకు రాఖీకట్టిన విద్యార్థులు.



ప్రజా గొంతుక చేర్యాల:అన్న,చెల్లెళ్ళ మధ్య ఉన్న అనుబంధాలకు సూచకంగా దేశ వ్యాప్తంగా రాఖీ పండుగ నిర్వహించుకుంటుంటే మండలంలోని రాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వినూత్నంగా "మనం చెట్లకు రక్షణ-చెట్లు మనకు రక్షణ" అంటూ వృక్షాలకు గులాబి పువ్వులతో అల్లిన రాఖిలను ఒకరికొకరు రాఖి కట్టి వినూత్న రీతిలో రాఖీ పండుగ నిర్వహించారు. రాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం వేణు, ఉపాధ్యాయురాలు నందిని ఆధ్వర్యంలో విద్యార్థులు ఒకరికొకరు గులాబి పువ్వులతో అల్లిన రాఖీలను కట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు రాఖీలను చెట్లకు కట్టి వృక్షో రక్షతి రక్షితః" అంటూ పాఠశాల ఆవరణలో చెట్లకు రాఖీ కట్టి ప్రతిజ్ఞ నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు.అనంతరం మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బజరంగ్ సేన యూత్



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య గత సంవత్సరం ఉపాధి కోసం దుబాయ్ వెళ్ళగా ఆకస్మికంగా గత నెలలో గుండెపోటుతో మృతి చెందాడు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఈ కుటుంబానికి సహాయం చేయడానికి గ్రామానికి చెందిన బజరంగ్ సేన యూత్ సభ్యులు ముందుకొచ్చారు.వారి చొరవతో రూ.8,500/- సేకరించి, గురువారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.6,500 విలువైన నిత్యవసర వస్తువులు మరియు రూ.2,000 నగదును కుటుంబానికి అందజేశారు. ఈ యూత్ సభ్యుల సేవా భావం పలువురి ప్రశంసలను పొందుతోంది.




# రెవెన్యూ డివిజన్ అంశాన్ని విద్యార్థిలోకానికి.

ప్రజా గొంతుక చేర్యాల : రెవెన్యూ డివిజన్ అంశాన్ని నేటి తరం విద్యార్థి లోకానికి వివరించి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేసి బందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచేర్యాల ప్రాంత ఔన్నత్యాన్ని, భౌగోళిక రాజకీయ పరిస్థితులను రాబోయే తరాలకు స్ఫూర్తిని అందించడమే లక్ష్యంగా, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను విద్యార్థులతో పాటు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా జేఏసీ మరింత ముందుకు వెళ్తుందని తెలిపారు. 12వ తేదీన జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ కు అందరూ సహకరించి రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి ఊపిరి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, పోలోజు వేంకటాద్రి, గడిపే బాలనర్సయ్య, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పోషబోయిన పరమశేఖర్, గూడెపు సుదర్శన్, కదుదూరి పుల్లారెడ్డి, గుస్క రాందాసు, శనిగరం శ్రీనివాస్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, సత్తాల మహేష్, శెట్టే శ్రీకాంత్, దాసరి హరిబాబు నంగి సత్తయ్య, కర్రే నర్సిరెడ్డి, పుల్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.